# దూరం

చిరాగ్గా తల తిప్పి చూశాడు చక్రవర్తి. తన ఆలోచనలకు అడ్డుపడినందుకు విసుగ్గా.

చిన్నబుచ్చుకుంది శ్రీమతి.

“ఎందుకలా చూస్తారూ” అంది సన్నగా, అభిమానంగా.

“ఏం లేదులే విషయం చెప్పు” అన్నాడు చక్రవర్తి. సాధ్యమైనంత సహనంతో.

“మొన్న బొగ్గులు వేసినతను వచ్చాడు డబ్బుల కోసం.”

“తీసుకో అక్కడ వున్నాయి” అని వేలు పెట్టి చూపించాడు. వెళ్ళి తీసుకుంటోంది.

హుఁ మనకెప్పుడూ పాలవాడికివ్వాల్సిందీ. బొగ్గులవాడి కివ్వాల్సిందే తప్ప ... మాట్లాడుకోవటానికి మరో విషయమే వుండదు మనమధ్య” విసుగ్గా అనుకున్నాడు చక్రవర్తి - ఆమెకు వినిపించేలా.

విచిత్రంగా అతనికేసి చూసి వెళ్ళిపోయింది శ్రీమతి.

మళ్ళీ తన కిష్టమైన ఆలోచనలలో పడిపోయాడు చక్రవర్తి.

* * *

సుజాత!

ఎంత కోమలంగా వుండేదప్పుడు!

ఎంత దర్పంగా. దర్జాగా వుండేదప్పుడు!

తనకేసి రవంతయినా చూసేదా-

తననసలు పట్టించుకొన్నట్లుండేదా-

అయినా ఆమె “అసలు మనిషి” ఇక్కడే పనికట్టి గుప్పిటిలో బిగించేశాడు తను.

భలే తమాషా!

భలే తమాషా ఐడియా వచ్చిందిలే. ఆ రోజున.

అసలు ఆ ఐడియా వచ్చినందుకు తనని తను మెచ్చుకోవాలి (ఇంకెవరయినా మెచ్చుకొనేంత విశేషం అందులో మో తినుక)

ఆ రోజులు జ్ఞాపకం వస్తున్నాయి.

రోజూ ప్రొద్దున్నా, సాయంత్రం పూలు కోసుకుంటూ వాళ్ళ పెరట్లో కనిపించేది సుజాత.

రోజు మొత్తంమీద చాలా సార్లు కనుపించేదికాని. ఇట్టే కనపడి అట్టే మాయమవుతూ వుండేది. పూలు కోసుకుంటపుడు మాత్రం తన కళ్ళకీ బుర్రకీ ఊపిరాడనంత పని కల్పిస్తూ చాలాసేపు కనిపించేది. చెట్లకు వున్న పూలన్నీ వదిలించేదాకా పెరట్లోనుంచి కదలేది కాదు. ఆమెకు ఎందుకో అంత పూలపిచ్చి అనుకునే వాడు తను.

ఆ పూల చెట్లన్నీ అక్షయపాత్రల్లాంటివి అయిపోతే ఎంత బావుణ్ణు రావణాసురుడి తలకాయల్లాగా కోసిన పువ్వు కోసినట్టే మొలుచుకొస్తుంటే రోజంతా ఆమెను చూస్తూ నించోవచ్చుకదా అనిపించేది.

(రోజంతా కనబడకుండా, అప్పుడప్పుడు కనపడుతూ వుంచేసే ఆరాటమూ. ఆ ఆరాటంలో అందమూ అలా నిలిచి వుంటాయనే సంగతి, అప్పటి అతనికి తెలియదు.)

ఆమె ఆ పెరట్లో అంతసేపు అటూ ఇటూ తిరిగినా. వాళ్ళ పక్కింటి పెరట్లోనే తనను గుమ్మంలో బొమ్మలా నిలబడే రవ్వంతయినా గమనించకపోవటం. గుర్తించకపోవటం అతనికి ఒకలాగా వుండేది.

యువ రక్తానికి సహజమయిన వెలితి సుళ్ళు తిరుగుతూ మరమేకులా హృదయాన్ని చీల్చివేసేది.

కానీ ఒక సంగతి మాత్రం అతను గమనించాడు.

ఆమె పూలు కోసుకోవటానికి రాబోతూ మాత్రం ఓసారి చూసీ చూడనట్లుగా తను నిలుచున్న గుమ్మంకేసి చూసేది. ఆనక అస్సలు తల తిప్పేది కాదు.

గమనించగా. గమనించగా మరో సంగతి గ్రహించాడు.

“ఆమె తలను తనవైపు తిప్పకుండ వుంచటానికి అతి జాగ్రత్తగా జాగ్రత్త తీసుకుంటోంది.”

మెడనరం పట్టిన మనిషిలా మెడను ఎప్పుడూ అటే తిప్పి వుంచటానికి శ్రమ పడుతూంది. ఆ చిన్న సంగతి పసికట్టేశాడు.

మెరుపులాంటి ఆలోచన తళుక్కున మెరిసింది.

అమలులో పెట్టాడు మర్నాడే.

ఆమె ఆనవాయితీ ప్రకారం పెరట్లోకి రావటానికి ముందే తన గుమ్మం పక్కన వున్న కిటికీ వెనకాల కాచుకొని కూర్చున్నాడు- కిటికీ రెక్కలు దాదాపు మూసివేసి రవ్వంత సందు చేసుకొని చూస్తూ.

ఆమె వస్తూ వస్తూ. ఆనవాయితీ ప్రకారమే చూసీచూడనట్టు ఓ సారి గుమ్మం వైపు చూసింది.... గుమ్మం ఖాళీగా వుంది.

ఆ తర్వాత పూలు కోసుకుంటూ. పువ్వు పువ్వుకీ గుమ్మంవైపు చూస్తోందామె. మాటి మాటికీ ఓరగానో. సూటిగానో, తను రోజూ నిలబడే చోటుకేసి చూస్తూనే వుంది.

అప్పుడు తెలుసుకున్నాడతడు ఓ బ్రహ్మాండమైన సత్యాన్ని — ఆడవాళ్ళ భాషలక్కూడా అర్థాలు సూటిగా వుండవని.

పువ్వు పువ్వునీ పరామర్శిస్తూ, పువ్వు పువ్వుకీ ఇటు చూస్తూనే వుంది సుజాత. ఆ పూలను కూడా సవ్యంగా కోయటం లేదన్న సంగతి స్పష్టంగా తెలుస్తోంది. కొన్నింటిని తొడిమల్లేకుండా కోస్తోంది. కొన్నింటిని తుంచిపారేస్తోంది. కొన్నింటిని గిల్లిపారేస్తూ వుంది.

కోసిన పువ్వులను చేతిలోని ప్లాస్టిక్ బుట్టలో వేసుకుంటున్నపుడు కూడా కొన్ని కొన్ని కిందే పడిపోతున్నాయి.

మొత్తంమీద ఆమె మనసు మనసులో లేదని, అది ‘ఇటే’ వుందనీ ఇట్టే గ్రహించేశాడు చక్రవర్తి.

సంతోషం పట్టలేక టక్కున గుమ్మంలో ప్రత్యక్షమయాడు.

షరా మామూలే!

సుజాతకి మెడనరం పట్టేసింది.

“స్ప్రింగ్” గా తల తిప్పేసుకుంది

అంతేకాదు. గిరుక్కున తిరిగి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

పెటా ఎటా కొండను పిసికినట్లు విసిరింది ముడుచుకున్న జడను వెనక్కి.

అయితేనేం—

అందులోనే వుంది అమర సందేశం— ప్రేమ సందేశం!

ఎదురు వచ్చాడు చంటి వెధవ.

“చంటి వెధవా!” అని విసుక్కుంటూ ఆలోచనలోంచి తప్పుకొన్నట్లు బయటపడ్డాడు చక్రవర్తి.

గింగిర్లెత్తిపోతున్నాయి చెవులు... వాడి ఏడుపుతో.



కె. జనార్దనశర్మ

పరిగెత్తుకుని వచ్చింది శ్రీమతి.

పనూ నే విసుక్కుంది అతనిమీద ..

"మీరు పక్కన వుండేనా అంతలా ఏడిపిస్తున్నారు. ఒక్క క్షణం ఆడించకూడదూ" అంది ఉయ్యాల తొట్టిని చేరుకుంటూ.

"ఊఁ ఇంక నాకదేపని" అన్నాడు చక్రవర్తి విసుగ్గా.

"ఏడవనీ వెధవని. ఏడిస్తే బలమేఁగా" అన్నాడు మళ్ళీ.


'అల్లల్లల్లా... పాపం ఆకలేసిందమ్మా చంటి వెధవకీ. మా తండ్రే మా తండ్రే ఏడవకు. వచ్చేశాగా" అంటూ వాడిని ఉయ్యాలలోనుంచి తీసుకొని మంచంమీద కూర్చుంది శ్రీమతి.

'లాలిపాటలు మాత్రం తెగ నేర్చుకుంటోంది. అల్లల్లల్లా .. నన్నన్నన్నా అంటూ అసహ్యంగా. ఎప్పుడూ ఆ చంటి వెధవనే పట్టుకుని ఊరేగుతుంటుంది .. ఆ వెధవ గుడ్డలన్నీ ఉతికించుకుంటూ ఛఛ' తల అటు తిప్పుకుని. మళ్ళీ ఇటు తిప్పి చూశాడు చక్రవర్తి.

చంటివాణ్ణి ఒడిలోకి తీసుకుని, గుండ్రాయిలా వున్న వాడి చిన్న తలకాయమీద పైట చెంగు కప్పేసి పాలిస్తోంది శ్రీమతి.

"రాక్షసి వెధవ. తోడేస్తున్నాడు... ... శ్రీకృష్ణుడు ప్రాణాలు తోడినట్లు... పీల్చి పారేస్తున్నాడు దాని యవ్వనాన్ని" అనుకున్నాడు చక్రవర్తి అసహనంగా.

అర్థంలేని అసహనమే అది. కానీ వయసటువంటిది పాపం.




భార్యకేసీ బిడ్డకేసీ అదోలా చూసి, తల అటు తిప్పేసుకొని, తలకింద చేతులు పెట్టుకుని, కిటికీలోంచి ఆకాశంలోకి చూస్తూ. మళ్ళీ తన ఇష్టమైన ఆలోచనలకి జారిపోయాడు.

* * *

ఆ తర్వాత తనకు చాలా దగ్గిరయింది సుజాత.

దగ్గరయినా దూరం దూరంగానే అర్థం కాకుండా వుండిపోయేది.

ఆడపిల్లలు మరి! ఏడిపించటమే వాళ్ళకి సరదా!

ఆమె దూరంగా వున్నకొద్దీ దగ్గిరవాలని తను తహతహలాడిపోయేవాడు. ఆమె దూరంగా వున్నంతసేపూ అన్నీ సందేహాలే తనకు. అన్నీ ఆరాటాలే.

ఆ రోజులు నిజంగా మర్చిపోలేనివి కదూ!



సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

ఆ ఆరాటం ఎంత అందంగా వుండేది. ఎంచక్కటి జ్ఞాపకాలవి!

ఆమె ఎప్పుడైనా వోణీలేకుండా చీర కట్టుకున్నా సరే తన హృదయం తహతహలాడిపోయేది కదా! ఆ చీరలో ఆమెను చూస్తుంటే తనకు దూరమైపోతున్నట్లే శంక కలిగేది.

తనకు అందకుండా ఎదిగిపోతుందేమోననీ. ఎగిరిపోతుందేమోననీ భయం వేసేది.

'ఆ చీరలో వెలిగిపోతున్నపుడు తనని గుర్తుకు తెచ్చుకుంటుందా ఆమె' అనే పిచ్చి ఆలోచనలో టిక్కుటిక్కుమనేది హృదయం.

అంతేకాదు—

ఆమె నలుగురు స్నేహితురాళ్ళతో కలిసి, వాళ్ళమధ్య నడుస్తూ ఎక్కడికైనా వెడుతున్నా....

కాలుమీద కాలువేసుకొని, ఠీవిగా కూర్చొని. కాగితం కలం పుచ్చుకుని, ఏదైనా సీరియస్‌గా వ్రాసుకుంటున్నా....

ఇతర ధ్యాసలు లేకుండా ఎంబ్రాయిడరీ అల్లికలలో ఊపిరి ఆడనంతగా మునిగి తేలుతున్నా.....

వళ్ళు విరుచుకొంటున్నా,

వంగి ముగ్గులు వేస్తున్నా....

మొగ్గలా ముడుచుకొని నిద్రపోతున్నా.

నాలుక కొనతో పెదిమలు తడిచేసుకుంటున్నా....

కాటుక దిద్దుకుంటున్నా,

కళ్ళు చక్రాలా తిప్పినా....

వాలు చూపులు చూసినా,

వయ్యారంగా నడిచినా....

కిన్నెరగానం చేసినా,

కోకిలా నవ్వినా...

.... ఏమిటో దిగులూ. ఏమిటో భయం—

—ఆమె తనకు అందకుండా అందల మెక్కి వెళ్ళిపోతుందేమోనని అంతులేని ఆరాటం.

ఆ ఆరాటం ఎంత భరించలేనిదయినా ఎంత తియ్యగా వుండేది! ఎంత తియ్యగా వుండేవి ఆ రోజులు....

అవును మరి!

అప్పుడామె కుమారి సుజాత!

ఆమెను గురించిన ప్రతి జ్ఞాపకమూ, అందంగానే వుంటుంది. ఆమె సమక్షంలో నిలుచున్న నిముషంకూడా దివ్యంగా వుంటుంది. యుగాలు గతించినా దివ్యంగానే తోస్తుంది స్మృతిపథంలో.

కానీ ఇప్పుడో- ఆమె శ్రీమతి సుజాత.

సాక్షాత్తూ తన శ్రీమతి.

అరచేతిలో అరటిపండు.

ఆ ఆరాటం లేదిప్పుడు.

ఆ అనుభవాలు తిరిగి రావు.

ఆ రోజులు మళ్ళీ రావు.

అప్పుడు దివ్యంగా తోచిన క్షణాలు ఇప్పుడు అతి సామాన్యంగా వున్నాయి. అతి సాధారణంగా తోస్తున్నాయి

భరించలేనిదయినా ఆ దూరమే పూలబాటలా వుంది.

ఈ సామీప్యంలో నిగసు లేదు—

ఆనాటి దిగులు లేదు.

ఆనాటి ఆరాటం లేదు.

ఆ రోజులు మళ్ళీ రావు.

* * *

అసహనంగా, పెలితిగా ఫీలవుతూ కళ్ళు మూసుకున్నాడు చక్రవర్తి.

చల్లని చెయ్యి నుదుటిని తాకింది.

కళ్ళు తెరచి చూశాడు.

సుజాత! చల్లగా చూస్తోంది.

"ఏమిటలా వున్నారు" అంది పడక మీద కూర్చుంటూ.

ఏమని చెపుతాడు. సవ్వదూ—

ఏం లేదన్నాడు చక్రవర్తి, మొహం చాటు చేస్తూ.

"అదేం కుదరదు. మీరీమధ్య అదోలా వుంటున్నారు.... ఏదో ఆలోచిస్తూ. ఇరవై నాలుగ్గంటలూ అంత తెగని ఆలోచనలు ఏం వుంటాయబ్బా! అంది సుజాత— శ్రీమతి సుజాత- గోముగా.

"అబ్బ నన్ను విసిగించకు పెళ్ళీ" అన్నాడు చక్రవర్తి విసుగ్గా.

చిన్నబుచ్చుకుంది సుజాత.

"అంత విసిగిస్తున్నానా నేను" అంది అతని భుజంమీద తలానించుకుంటూ, బాధపడినట్లున్న స్వరంతో.

సంసార భారాన్ని మోయటానికే

కాకుండా. అలసట చెందిన అతివకు ఆశ్రయం ఇవ్వడానికికూడా నిరాకరించబడిందేమో ఆ భుజం

అతను చాలా సేపటివరకూ ఏమీ మాట్లాడలేదు.

"చెప్పండి. ఏమిటి... ఈ మధ్య ఇరవై నాలుగ్గంటలూ ఆలోచనలలో మునిగి తేలుతున్నారు ఏమిటంత ఆలోచనలు చెప్పరూ"

అయినా మాట్లాడలేదతడు ఎంతసేపటికి—

"ఏం లేదులే. నేను మారిపోయానా, నీవు మారిపోతున్నావా అని ఆలోచిస్తున్నానులే" అన్నాడు ఎలిగా.

"అదేం. ఇద్దరం మారిపోతూ వుండవచ్చేమో" అంది సుజాత.

"అదేం కాదు. నీవే మారిపోయావు పూరిగా"

"అలాగా. ఏం మారిపోయాను నేను. చెప్పండి."

"నిజంగానే మారిపోతున్నావ్. మన పెళ్ళి కాక ముందున్న సుజాతవి కావిప్పుడు నీవు. అందావె పోతున్నావ."

కిసుక్కున నవ్వింది సుజాత.

"ఎందుకు నవ్వుతావలా" చిరాగ్గా అన్నాడు చక్రవర్తి.

"పెళ్ళయ్యేసరికి ఆడపిల్లలంతా ఆరిందలైపోతారు మా అమ్మమ్మ అంటూ వుండేదిలెండి. ఆ సంగతి గుర్తొచ్చి నవ్వొచ్చింది అది సరే కానీ నేను ఆరిందా నపోతూంటే మీ కెందుకంత దిగులు"

"దిగులని ఎవరన్నారు?"

"అహఁ దిగులు కాదులెండి మరేవిటి?" అంది సుజాత గడుసుగా- ఆ గడుసుతనం కనబడనీయకుండా.

మళ్ళీ కాస్సేపు మాట్లాడలేదు చక్రవర్తి.

"ఏమిటో నువ్విలా ఆరిందాలా మారిపోతుంటె నాకు తోచదు" అన్నాడు చివరికి- దిగులుగా.

"అవి కన్పేనా మీ దిగులుకి .. అహఁ దిగులు కాదులెండి .. తోచకపోవటానికి .. కారణం. మరింకేదైనా వుందా? ప్లీజ్ చెప్పరూ" బ్రతిమాలుతున్నట్టుగా అడిగింది సుజాత

ఒక్క నిముషం ఆలోచించాడు చక్రవర్తి.

"చెప్పనా మరి" అన్నాడు ఆమె చెక్కిలి

---

## మీరు చదివిన మరో మూడు నవలలపై బ్యాలట్ పోటీ!




మీరు బ్యాలెట్ పత్రాలు పంపవలసిన ఆఖరు తేది
**30-11-75**

ఈ ప్రకటనను కత్తిరించి పోస్టులో పంపండి

జులై 1975 నవల
**రేపటి కొడుకు**
మల్లాది వెంకట కృష్ణమూర్తి

ఆగస్టు 1975 నవల
**మృదుల**
ఉండవల్లి జయశ్రీ

సెప్టెంబరు 1975 నవల
**కాంతా కనకాలు**
పురాణం సూర్యప్రకాశరావు

పై మూడు నవలలను చదివాను.

వీటిలో ____________________

నవలా ప్రియదర్శిని పత్రికంలో సు. 1116 — బహుమతి- యోగ్యమైనదిగా భావించి ఓటు చేస్తున్నాను.

సంతకం ____________________


అడ్రసు ____________________

____________________

పై మూడు నవలలో ఒక నవల పేరు మాత్రమే పాఠకులు బహుమతికి సూచించాలి. బ్యాలట్ పత్రాలను పోస్టుద్వారాగాని, ఏజెంట్లద్వారాగాని పంపవచ్చును.

**పాఠకులు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొని మీ అభిమాన నవలను గెలిపించండి!**

ఎడిటర్, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టు బాక్సు నం. 112, విజయవాడ — 520 010




రాస్తూ, కనుబొమ్మలు ఒద్దుతూ.


తల వూపింది సుజాత.

"బాధపడవు కదూ!"

"బాధపడటం ఎందుకూ."

జవాబు చెప్పలేదు చక్రవర్తి. సుజాతను గుండెలమీదికి తీసుకొని, ఆమె వెన్నుమీది కాలువలో వ్రేళ్ళతో రాస్తూ, చాలా సేపు ఆలోచనలో పడ్డాడు. తన ఆలోచనలను కూడగట్టుకొని మనసులో మాట వెళ్ళగక్కాడు:

"ఏమిటోరా! పెళ్ళికాకపూర్వం మనసంతా నీమీదే వుండేది. నీవు దక్కుతావో దక్కవో అనే తహతహతో రెపరెపలాడిపోయేది మనసు. ఆ రెపరెపలు ఇప్పుడు లేవు. బోరు కొట్టేస్తోంది జీవితం. వెగటు పుట్టేస్తోంది. పూర్వం ఎప్పుడూ నీగురించే ఆలోచించేవాణ్ణి. నీ ధ్యాసలోనే కొట్టుకుపోయేవాణ్ణి. దూరంగా వున్నకొద్దీ దగ్గరయేదానివి అప్పుడు. దగ్గరవుతున్న కొద్దీ దూరమైపోతున్నావు ఇప్పుడు. నీగురించిన ఆలోచనలే కిట్టటంలేదు. మళ్ళీ బాధ వేస్తుంది... నీకు అన్యాయం చేస్తున్నానేమోనని. రకరకాలుగా వుంటోంది మనసంతా. అదివరకులా వుండటంలేదు; నీ గురించి మునుపటి ఆరాటమూ దిగులూ లేవిప్పుడు. అటువంటప్పుడు నిశ్చింతగా వుండవలసిందిపోయి ఈ కొత్త దిగులేమిటో అర్థం కావటంలేదు. ఏమిటో బొత్తిగా తోచటం లేదిప్పుడు" ఒక్కొక్క వాక్యాన్నే ఆగి ఆగి అంటూ. స్వగతంలా మాట్లాడుకుంటున్నట్లుగా పూర్తి చేశాడు చక్రవర్తి.




ఒక్క క్షణం ఆలోచించింది సుజాత.

ఆమె చురుకైన బుర్ర చురుగ్గా పని చేసింది.

ముందస్తుగా, తన ముఖం అతనికి కనిపించకుండా అతని మెడక్రింద దాచుకొంది.

ఆనక స్వరాన్ని అదుపులోకి తెచ్చుకొని అతని భుజంమీద మునివేళ్ళతో మృదువుగా రాస్తూ... అతనికంటే మెల్లిగా మెత్తని స్వరంతో అంది:

"నిజమే సుమీ! ఇటువంటి ఆలోచనలు రావటం అసహజమేమోనని అనుకుంటున్నాను ఇన్నాళ్ళూ. కానీ, మీరిప్పుడు మనసు విప్పి చెపుతుంటే అనిపిస్తోంది.... సహజమేనేమోనని. అటువంటి ఆలోచనలు అసందర్భమేమోనని ఇన్నాళ్ళూ నాలో నేనే దాచుకున్నాను నేను. కానీ ఇప్పుడు చెప్పడానికి ధైర్యం కలుగుతోంది. అలా ఆలోచించటం ఎవరికైనా సహజమేనన్నమాట. మొన్నీ మధ్యనుంచీ నాకూ అలాగే అనిపిస్తోంది ఏమిటో. పెళ్ళికాక ముందు ఇలా వుండేది కాదు. ఎప్పుడూ మీ గురించిన ఆందోళనే వుండేది. మీరు ఏమైపోతారోనని, ఏ వెర్రి భ్రమలకైనా లొంగి ఇంకెవరి స్వంతమైనా అయిపోతారేమోననీ. గుండె కొట్టుకునిపోయేది. కానీ ఇప్పుడు ఆ ఆలోచనల గురించి తలుచుకుంటేనే నవ్వొస్తోంది. 'ఎందుకలా వెర్రిగా ఆలోచించేదానినా' అని. మీరు అంతగా నాకోసం తహతహలాడిపోతున్నా నాకు అంత ఆరాటం ఎందుకు కలిగేదా అన్న ఆలోచన వస్తే, నా మీద నాకే జాలేస్తోందిప్పుడు. గుర్తొస్తోందా మీకు, నాతో ఎంత పరిచయం అయినప్పటికీ నేనెక్కడ ఎదురయినా దిగులుగా నా కళ్ళలోకి చూసేవారు మీరు. మా ఇంట్లో నాతో చనువుగా మాట్లాడేటప్పుడు కూడా భయం భయంగా, ఎక్కడ ఏ మాట అంటే నాకు కోపం వస్తుందో అన్నట్లుగా జాగ్రత్తలు తీసుకొనేవారు. అప్పుడు నాకు తెలిసి చచ్చేదికాదు— అంత ఇదయిపోయే మగవాడు గుప్పిటి దాటిపోలేడని. ఆ సంగతి తెలియక అనవసరంగా భయపడిపోయేదానిని...."

భయపడిపోయాడు చక్రవర్తి. బెంగ పుట్టింది. భయం హెచ్చింది. ఆమె ఎక్కడ దూరమైపోతుందోనని భయపడిపోతున్నట్టుగా ఆమె వీపు చుట్టూ చేతులు బిగించాడు.

అతనికి కనబడకుండా జాగ్రత్తపడి, పకపకా లోలోన నవ్వుకుంది సుజాత.

తన నోటి నుండి ఆ మాటలు వెలువడుతున్నంతసేపూ అతని చేతులు తనచుట్టూ బిగిసిపోవటం గమనించి తృప్తిగా విజయం సాధిస్తున్నట్లుగా నవ్వుకుంది.

చెప్పవలసిందంతా చెప్పి, చివరకు అతని మెడక్రింద మరింతగా ముఖం దాచుకుంది కొంటెగా నవ్వుకుంటూ.

ఈ సంగతులేవీ తెలియని చక్రవర్తి భయపడిపోతూ. ఆరాటపడిపోతూ,

-"నా సుజీ! నాకు దూరమైపోకురా!" అంటూ, ఆత్రంగా ఆమెను గుండెలకదిమేసుకున్నాడు, గాలికూడా చొరనంతగట్టిగా, ఆమె కౌగిలి ఎక్కడ దక్కకుండా పోతుందోనన్నంత భయంగా.

బిగిసిపోయిన కౌగిలిలో. గుంభనగా గువ్వపిట్టలా ఒదిగిపోయి. 'పిచ్చిమగాడు' అనుకుంది సుజాత ముసిముసిగా నవ్వుకుంటూ.

★

